


# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక



సంపుటి : 01 సంచిక : 515 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శుక్రవారం.14 .11.2025 పేజీలు : 6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


# డఫోడిల్స్ పాఠశాల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో డఫోడిల్స్ విద్యార్థుల ప్రతిభ

మొత్తం 128 ప్రాజెక్టులలో ు డఫోడిల్స్ విద్యార్థులకు 1వ,4వ స్థానాలు

రాష్ట్ర స్థాయికి ఎంపికైన వరంగల్ జిల్లాలో ఏకైక పాఠశాల ప్రాజెక్టుగా నర్సంపేట డఫోడిల్స్ పాఠశాల

వివేకానంద స్ఫూర్తి మనకు మార్గదర్శకం కావాలి – కలెక్టర్ సత్య శారద పిలుపు!

డఫోడిల్స్ విద్యార్థులు చూపిన కృషి, నిబద్ధత, ఆవిష్కరణాత్మక ఆలోచన కలెక్టర్‌ను మెప్పించాయి!

పాఠశాల చెర్మన్ చింతల నరేందర్, సైన్స్ ఉపాధ్యాయుడు సాయి కిరణ్ కృషి ప్రశంసనీయం కలెక్టర్ అభినందనలు

వరంగల్ జిల్లా లో గర్వంగా నిలిచిన డఫోడిల్స్ పాఠశాల

వరంగల్ జిల్లా నర్సంపేట : ఏ అడ్డంకి వచ్చినా వెనక్కి తగ్గకండి పరీక్షల్లో, జీవితంలో, లక్ష్య సాధనలో వివేకానంద స్ఫూర్తి మనకు మార్గదర్శకం కావాలి అని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో వరంగల్ లోని పోతన ఆడిటోరియంలో స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా జరిగిన యువజన ఉత్సవాల్లో డఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటారు. మొత్తం 128 ప్రాజెక్టులలో, డఫోడిల్స్ విద్యార్థులు మొదటి స్థానం మరియు నాలుగో స్థానం సాధించడం విశేషం. అంతేకాక, రాష్ట్ర స్థాయికి ఎంపికైన వరంగల్ జిల్లాలో ఏకైక పాఠశాల ప్రాజెక్ట్‌గా నిలిచినా నర్సంపేట లోని డఫోడిల్స్ పాఠశాల మరోసారి తన కీర్తి పతాకాన్ని ఎగురవేసింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డఫోడిల్స్ పాఠశాల విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసిస్తూ కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ.... మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణలలో ముందుకు వెళ్లే దృఢసంకల్పం కలిగి ఉండాలి. చదువుతో పాటు పరిశోధన, క్రీడలు, సేవా భావం ఉంటే మన దేశం అభివృద్ధి దిశగా దూసుకుపోతుంది అని వివేకానందుని స్ఫూర్తితో ముందుకు సాగుతున్న ఈ తరహా విద్యార్థులు మన సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు. విజయం ఒక్కరోజులో రాదు, దానికి వెనుక కష్టపాటు, మార్గదర్శకత్వం, నిబద్ధత తప్పనిసరి. డఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు ఈ మూడు లక్షణాలను తమ ప్రాజెక్ట్ ద్వారా అద్భుతంగా చూపించారు అని అన్నారు. డఫోడిల్స్ పాఠశాల చెర్మన్ చింతల నరేందర్ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ అందిస్తున్న సౌకర్యాలు ప్రశంసనీయమైనవి. విద్యార్థులను పరిశోధనాత్మక దిశగా నడిపిన సైన్స్ ఉపాధ్యాయుడు సాయి కిరణ్ మార్గదర్శకత్వం అత్యంత ప్రశంసనీయం. ఇలాంటి ఉపాధ్యాయులు ఉంటే విద్యార్థులు ఖచ్చితంగా రాష్ట్ర, జాతీయ ఉన్నత స్థాయిలో రాణిస్తారు అని ఈ విజయానికి కారణమైన విద్యార్థులు తమ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. వారు తయారుచేసిన ప్రాజెక్ట్



వినూత్నత, లోతైన ఆలోచనతో న్యాయనిర్ణేతల మన్ననలు పొందింది అంటూ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, యువజన / క్రీడల అధికారి అనిల్‌కుమార్, ప్రిన్సిపాల్ భుజంగారెడ్డి, సైన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జాతీయ యువజన అవార్డు గ్రహీత శ్రీకాంత్, జానపద కళాకారుడు ఆకులపల్లి కరుణాకర్, రాజేందర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.




## 13 కోట్ల నిధులతో దీపం పనులను ప్రారంభించిన మంత్రి సీతక్క




ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 13

గురువారం వెంకటాపూర్ మండలం లోని పాలంపేట (రామప్ప సరస్సు) లో 13 కోట్ల నిధుల తో ద్వీపం అభివృద్ధి పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో భాగంగా టూరిజం ఇంజనీరింగ్ డి ఈ ధనరాజ్, ఏ ఈ విజయ్, తహసిల్దార్ గిరిబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏరియల్ సర్వే

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

నవంబర్ 13 శేషాచలంలో అడవుల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏరియల్ సర్వే చేస్తున్నారు. ఈ భూముల వ్యవహారంపై అధికారులకు పవన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. శేషాచలంలో కబ్జాపై జనసేన వీడియో విడుదల చేసింది. అటవీ భూములు కబ్జా చేశారంటూ పవన్ కల్యాణ్ స్వయంగా వీడియో తీశారు. అడవి మధ్యలో వారసత్వంగా భూమి ఎలా వచ్చిందని పవన్ ప్రశ్నించారు. మంగళంపేట అడవుల్లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి



రామచంద్రారెడ్డి మొత్తం 76.74 ఎకరాల అటవీ భూములు కబ్జా చేశారంటూ పవన్ పోస్టు.




## బ్యాంక్ సేవల్లో లంచ్ బ్రేక్ పేరుతో కౌంటర్లను మూసివేయడానికి వీలులేదు.




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్

భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్‌బీఐ) నిబంధనల ప్రకారం. ప్రభుత్వ, ప్రైవేట్ లేదా సహకార బ్యాంకుల్లో భోజనం కోసం ఎలాంటి నిర్ణీత సమయం లేదు. భోజన సమయంలో కౌంటర్లన్నీ ఒకేసారి మూసివేయకూడదు. విధుల్లో ఉన్న సిబ్బందిలో ఎవరో ఒకరు రొటేషన్ పద్ధతిలో కస్టమర్లకు తప్పనిసరిగా సేవలు అందించాల్సి ఉంటుంది. ఒకప్పుడు బ్యాంకుల్లో ఈ లంచ్ బ్రేక్ ఉండేది... కానీ ప్రస్తుతం ఇది చెల్లదు. ఒకవేళ ఏ బ్యాంకులోనైనా లంచ్ బ్రేక్ పేరు చెప్పి ఇబ్బంది పెడితే వినియోగదారులు ఆర్‌బీఐ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

## అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన మంత్రి లోకేష్



అనకాపల్లి నివాస్ న్యూస్ నవంబర్ 13

భోగాపురం సీనియర్ నాయకులు, అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు లక్ష్మీ రమ్య, అనంత్ బాబులను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అంచింది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.



## పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.ఘనంగా పడమటి ఆంజనేయస్వామి జాతర మంత్రి వాకిటి శ్రీహరి జాతర పనులపై అధికారులతో రివ్యూ నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరి డిసెంబర్ 02న జాతర ప్రారంభం నవంబర్ 30న కోనేరు ప్రారంభం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తాగునీటి ఏర్పాటు,కోనేరు వద్ద స్నానం ఆచరించే వారికి స్త్రీ,పురుషులకు వేరేవేరుగా గదులు,శానిటేషన్,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా చూసుకోవాలి జాతర కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని జాతరకు వచ్చే భక్తులు అన్నిరకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశం

## గురజాల గ్రామానికి.బీటీ రోడ్డు మంజూరు, పనులు ప్రారంభం



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా కృష్ణ మండల కేంద్రంలోని రైల్వే వంతెన నుండి గురజాల గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉందని, దీనిపై వాకిటి శ్రీహరి చొరవతో బీటీ రోడ్డు మంజూరు అయ్యిందని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, సంబంధిత అధికారులు, ముఖ్య నాయకులు టెంకాయ కొట్టి, జేసీబీ పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించారు. రోడ్డు అభివృద్ధికి కృషి చేసిన వారికి గుర్జాల్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో మఖ్తల్ లో డిగ్రీ ఎగ్జామ్ సెంటర్ కు గ్రీన్ సిగ్నల్




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. ఈ ఏడాది నుంచే తీరనున్న డిగ్రీ విద్యార్థుల ప్రయాణ కష్టాలు మక్తల్ ప్రాంత డిగ్రీ విద్యార్థుల ప్రయాణ కష్టాలకు మంత్రి వాకిటి శ్రీహరి చెక్ పెట్టారు. ఏండ్ల తరబడి డిగ్రీ పరీక్షలు రాసేందుకు మక్తల్ విద్యార్థులతో పాటు... చుట్టుపక్కల కృష్ణ ,మాగనూరు, నర్వ, ఉట్కూరు ప్రాంతాలకు చెందిన డిగ్రీ విద్యార్థులు. డిగ్రీ పరీక్షలు రాయాలంటే దాదాపు 100 కిలోమీటర్లకు పైగా ప్రతిరోజు ప్రయాణించి నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లి. డిగ్రీ పరీక్షలు రాయాల్సిన దుస్థితి గతంలో ఉండేది. అయితే సమస్య మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి వచ్చిన వెంటనే. పాలమూరు యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోనే డిగ్రీ ఎగ్జామ్ సెంటర్ ను ఏర్పాటు చేసి.. ఇకపై డిగ్రీ పరీక్షలు మక్తల్ పట్టణంలోనే విద్యార్థులు రాసే విధంగా ఈ ఏడాది నుంచే అమలయ్యేలా మంత్రి వాకిటి శ్రీహరి చొరవ తీసుకోవడంతో డిగ్రీ విద్యార్థులు ధన్యవాదాలు తెలిపినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. మక్తల్ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి వాకిటి శ్రీహరి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. డిగ్రీ కాలేజీ కోసం మినీ స్టేడియంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బంది లేకుండా డిగ్రీ విద్యార్థులు చదువుకునేలా ఏర్పాటు చేశారని, తాజాగా మక్తల్ లోనే డిగ్రీ పరీక్షలు రాసేలా మంత్రి వాకిటి శ్రీహరి చొరవ తీసుకున్నారని. అతి త్వరలో డిగ్రీ కాలేజీ శాశ్వత భవనాన్ని సైతం పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్,నాయకులు కట్టా సురేష్ గుప్తా, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, మార్కెట్ డైరెక్టర్ ఫయాజ్, సీనియర్ నాయకులు గాయత్రి అనిల్, బోయ వెంకటేష్, గుంతలి రవి, మిస్కిన్ నాగరాజు, వాకిటి భాస్కర్, రాజు ,తదితరులు పాల్గొన్నారు

## ఇటుక బట్టీల యజమానులకు హెచ్చరిక.18 ఏళ్ల లోపు బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.జక్లేర్ సమీపంలోని ఇటుక బట్టీల వద్ద జిల్లా శిశు సంక్షేమ శాఖ అవగాహన సదస్సు నిర్వహించింది. 18 ఏళ్ల లోపు బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు యజమానులను హెచ్చరించారు. ఆరేళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారం, పాఠశాల, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

## కిన్నెరసాని గురుకులం లో గిరిజన ఆహార ఉత్సవం



**నివాస్ న్యూస్ పాల్వంచ (జిల్లా ప్రతినిధి హేమశ్రీ)**

గిరిజన గురుకుల పాఠశాల (బాయ్స్) కిన్నెరసాని నందు గురువారం జనజాతీయ గౌరవ దివస్ ఉత్సవాల్లో భాగంగా గిరిజన ఆహార ఉత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గిరిజన కుటుంబాలు రోజువారీగా ఉపయోగించే వివిధ రకాల సాంప్రదాయ ఆహార పదార్థాలను ప్రదర్శించారు. వాటి పోషక విలువలు, సాంస్కృతిక ప్రాధాన్యం గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరణ ఇచ్చారు. ప్రిన్సిపాల్ ఎస్.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, “ఇలాంటి కార్యక్రమాలు గిరిజన సాంప్రదాయాల పరిరక్షణకు, విద్యార్థుల్లో సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించడానికి దోహదపడతాయి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గీసుగొండ మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి

### మీ భద్రత - మా బాధ్యత.




**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి నవంబర్ 13**

ప్రజలకు తెలియజేయదగినది ఇటీవలి కాలంలో కొన్ని ప్రాంతాలలో దొంగ గతనాలు చోటుచేసుకోవడంతో, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి కింది సూచనలను తప్పనిసరిగా పాటించగలరు. రాత్రి వేళల్లో ఇళ్ల తలుపులు, కిటికీలను బిగించి మూసి ఉంచండి. ఇంటి ముందు, వెనుక భాగాల్లో లైట్లు వెలిగించి ఉంచండి. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు గమనించిన వెంటనే గీసుగొండ పోలీస్ స్టేషన్ లేదా 100కు సమాచారం ఇవ్వండి. బంగారు నగలు, నగదు వంటి విలువైన వస్తువులను ఇంట్లో కాకుండా సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచండి. మీ ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగ తనాలను ముందుగానే అరికట్టవచ్చు.పోలీసు రాత్రి గస్తీ బృందాలకు పూర్తి సహకారం అందించండి.గ్రామాల యువత అలర్ట్‌గా ఉండి, అనుమానిత వ్యక్తులు లేదా తెలియని వాహనాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరు.ప్రజల సహకారమే దొంగ గతనాల మరియు నేరాల నివారణకు ప్రధాన బలం. మీ భద్రత – మా బాధ్యత. గీసుగొండ పోలీస్ – ప్రజల సేవలో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది. ఇట్లు మీ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్

## కళా ఉత్సవ్ రాష్ట్రస్థాయి విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నివాస్ న్యూస్ కొత్తగూడెం (జిల్లా ప్రతినిధి హేమశ్రీ)

నవంబర్ 6, 7 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో జిల్లా నుండి హాజరైన 26 మంది విద్యార్థుల బృందంలో 8 మంది రాష్ట్ర స్థాయి బహుమతులు సాధించడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థులు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలసి రాష్ట్ర స్థాయి పోటీల వివరాలను వివరించారు. విజేతల జాబితా:వి.అన్విత విజువల్ ఆర్ట్స్ (2డి) ప్రథమ బహుమతి, ఎం.ధవళ శాస్త్రీయ నృత్యం ద్వితీయ బహుమతి,సేవిత శ్రీ వైష్ణవి గాత్ర సంగీతం ద్వితీయ బహుమతి,జి.అభినవ్ భవన్ వాద్య సంగీతం ద్వితీయ బహుమతి,డి.భావన వాద్య సంగీతం తృతీయ బహుమతి,పి.శ్రీ వైష్ణవి,బి.మీనామృత విజువల్ ఆర్ట్స్ (3డి గ్రూప్) ప్రోత్సాహక బహుమతి బి.సుగంధిని విజువల్ ఆర్ట్స్ (3డి) ప్రోత్సాహక బహుమతి, విజువల్ ఆర్ట్స్ (2డి) విభాగంలో ప్రథమ బహుమతి సాధించిన వి.అన్విత జాతీయ



స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో పూణేలో జిల్లా తరపున పాల్గొనబోతున్నందుకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బి.నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజశేఖర్,ఎస్కే. సైదులు, ఎన్. సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మనసెరిగి మసులుకుందాం. పిల్లలతో రోజూ కాసేపైనా గడుపుదాం.నిర్లక్ష్యం చేస్తే విపరీత పరిణామాలకు అవకాశం.

### నేడు బాలల దినోత్సవం. తెలుగు ఉపన్యాసకులు, సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్.

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం జక్లేర్. గ్రామం. నేడు బాలల దినోత్సవం.పిల్లలతో రోజు కాసేపైనా గడుపుదామని నిర్లక్ష్యం చేస్తే విపరీత పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని నేటి బాలల దినోత్సవం సందర్భంగా తెలుగు ఉపన్యాసకులు, సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్కూల్లో టీచర్ చెప్పిన పాఠం గురించి కావచ్చు, తన దగ్గర నుంచి ఫ్రెండ్ పెన్సిల్ కొట్టేసిన విషయం కావచ్చు,బర్త్ డే ఇచ్చిన చాక్లెట్ గురించి కావచ్చు ఏదైనా సరే ఆ రోజు స్కూల్లో జరిగిన విషయాలను అమ్మానాన్నలకు చెప్పుకోవాలని పిల్లలు ఆరాట పడుతుంటారు. పొద్దున వెళ్లి సాయంత్రానికి ఇంటికి చేరిన పిల్లలు ఏదో చెప్పబోతుంటే చాలామంది తల్లిదండ్రులు వాళ్లను పట్టించుకోరు.ఒకటికి రెండుసార్లు చెప్పాలని ప్రయత్నించిన తర్వాత అమ్మానాన్నలు తన మాట వినిపించుకోవడంలేదనే భావనకు లోనవుతారు.పిల్లలు ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వగానే మార్కులు ఎందుకు తక్కువ వచ్చాయంటూ గర్జించే తల్లిదండ్రులు ఎక్కువగా ఉన్నారని పేర్కొన్నారు.స్కూల్లో ఆడుతూ పడిపోయినప్పుడు జారిన గాయం గురించి చెబుతుంటే ఎందుకు పరుగు పెట్టావ%శీ%టూ తిట్టడంతో పసి హృదయం తల్లడిల్లి పోతుందని,వారు చెప్పిన విషయాన్ని వినిపించుకోకుండా నిర్లక్ష్యం చేయడం మూలంగా పసి మనస్సులు గాయపడతాయని తెలిపారు.ఇది భవిష్యత్తులో దుష్పరిణామాలకు దారి తీయడానికి అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు కనీసం రోజు ఒక గంట అయినా పిల్లలతో ప్రశాంతంగా గడపాలని,వారు చెప్పేది శ్రద్ధగా వినాలన్నారు.వీలైనంతవరకు స్మార్ట్ ఫోన్ కు దూరంగా ఉంచాలని,దీనికి బదులు ఆడుకునేందుకు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు.కొన్ని కుటుంబాలు అయితే చిన్నారులు ఇంటికి చేరుకోగానే హోంవర్క్ గురించి తప్ప మరే విషయంని పట్టించుకోరని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలకు ఇరుగుపొరుగు



పిల్లలతో కలిసి ఆడుకోవాలని, సైకిల్ ఎక్కి తిరగాలని ఇంకా పలు కోరికలు ఉంటాయని చదువు ముఖ్యమే,కానీ ఆటలు కూడా పిల్లలకు ముఖ్యమనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలని ఆయన సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత స్థితికి ఎదగాలని కోరుకుంటారు ఈ ప్రక్రియలో మనకు తెలియకుండానే పిల్లలపై ఒత్తిడిని పెంచుతున్నారని ఈ క్రమంలో వాళ్ల బాల్యాన్ని సహజంగా నేర్చుకునే ప్రక్రియను ఓటమిని తట్టుకునే శక్తిని దూరం చేస్తున్నారన్నారు. ఎప్పుడు గెలవాలనే చెబుతాం.ఓడిపోయిన పరవాలేదని విషయాన్ని చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.అతి ప్రేమతో వాళ్లకు ఏ చిన్న సమస్య వచ్చినా మనమే పరిష్కరించడం వల్ల వారు సమస్యలను ఎదుర్కొనే శక్తిని పెంచుకోలేకపోతున్నారని సొంతంగా నేర్చుకునే, సమస్యలను పరిష్కరించుకునే అవకాశం వారికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.నేటి బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బేతంపూడి పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేసిన ఎ.సి.ఎం.ఓ. కీసరీ రమేష్

### విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు పాత్ర కీలకం:

నివాస్ న్యూస్ సుజాత నగర్

కొత్తగూడెం రైల్వే ఉద్యోగుల ఆధ్వర్యంలో బేతంపూడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు యూనిఫాం, టై, బెల్ట్, సంచులు, పరీక్ష ప్యాడ్లు, కలం, పెన్సిల్ తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ బీసీఎం పీఎంఆర్స్ ఏసీఎంఓ కె. రమేష్ చేతుల మీదుగా విద్యార్థులకు సామగ్రి పంపిణీ జరిగింది.అనంతరం ఏసీఎంఓ చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన వయోజన విద్య కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ ఇంటింటా చదువు,ఊరంతా వెలుగు కార్యక్రమం కింద అక్షరవికాసం వంతెన పుస్తకాలను గ్రామ మహిళలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్వారం పే సెంటర్ ప్రధానోపాధ్యాయురాలు



సునీత,ఎస్సిఆర్పి బి.రమేష్, బేతంపూడి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు పాపారావు,ఉపాధ్యాయురాలు వెంకటరమణ,గ్రామ పెద్దలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,గ్రామస్తులు,యువత తదితరులు పాల్గొన్నారు.

## అక్కినేని కుటుంబం వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్న కొండ సురేఖ

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 13 మొన్న రాత్రి అక్కినేని నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటూ పశ్చాత్తాపం ప్రకటిస్తూ ఎక్స్ వేదికగా సారీ చెప్పిన మంత్రి కొండా సురేఖ.. అదే విషయాన్ని మీడియా ముందు చెప్పారు.. సురేఖ తన వ్యాఖ్యలు ఉపసంహరించుకున్న నేపథ్యంలో ఆమెపై వేసిన కేసును నాగార్జున ఈరోజు విత్ డ్రా చేసుకున్న విషయం తెలిసిందే.



## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మొగల్తూరు సబ్ రిజిస్టర్

నరసాపురం, మొగల్తూరు(పశ్చిమగోదావరి జిల్లా): మొగల్తూరు సబ్ రిజిస్టర్ సబ్బిత శ్రీనివాసులు సైబర్ నేరగాళ్లు ఏసీబీ పేరుతో బెదిరించి రెండు లక్షల కొట్టేశారు. మరో లక్ష రూపాయలు కోసం డిమాండ్ చేయటంతో అనుమానం వచ్చిన సబ్ రిజిస్టర్ మొగల్తూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో బెదిరించింది సైబర్ నేరగాళ్ల బురిడీ కొట్టించారని నిర్ధారించుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం ఉదయం సబ్ రిజిస్టర్ శ్రీనివాస్ కు ఏసీబీ పేరుతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. ‘నీ మీద అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయని, మేము రాకుండా ఉండాలంటే మూడు లక్షలు మా అకౌంట్లో వేయాలని’ కాల్ చేశారు. దీంతో శ్రీనివాస్ భయపడి ముందుగా రెండు లక్షలు ఫోన్ పే చేశాడు. అయినప్పటికీ కేటుగాళ్ళు విడిచి పెట్టలేదు. మిగిలిన లక్ష రూపాయలు అకౌంట్లో వెయ్యాలని పట్టుపట్టడంతో అనుమానం వచ్చిన సబ్ రిజిస్టర్ మొగల్తూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో బుధవారం మొగల్తూరు ఎస్సై వై.నాగలక్ష్మి కేసు నమోదు చేసారు


# ఈనెల 16న గద్వాల జిల్లా ఇండోర్. స్టేడియంలో ఘూటింగ్ బాల్ పోటీలు.

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.తెలంగాణ రాష్ట్ర ఘూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య ఆదేశాల మేరకు, గద్వాల జిల్లా ఘూటింగ్ బాల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఆధ్వర్యంలో ఈ నెల 16న ఆదివారం గద్వాల ఇండోర్ స్టేడియం లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి అస్మిత ఖే లో ఇండియా ఘూటింగ్ బాల్ ఉమెన్స్ ఓపెన్ టు ఆల్ టోర్నమెంట్, కం సెలక్షన్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఘూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా చైర్మన్ బి.గోపాలం తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ఐదు జిల్లాలు నారాయణపేట, వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల్, మహబూబ్నగర్ ఓపెన్ టు ఆల్ ఉమెన్స్ జిల్లా జట్లు ఈనెల 16న ఉదయం 9 గంటలకు గద్వాల జిల్లా సెక్రటరీ మంజునాథ్ కు ఇండోర్ స్టేడియంలో రిపోర్ట్ చేయాలని, పాల్గొను బాలికలు, మహిళలు ఆధార్ కార్డ్, బోనఫైడ్, క్రీడా దుస్తులు ధరించి హాజరుకావాలని బి . గోపాలం తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఘూటింగ్ బాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన అమ్మాయిలను ఎంపిక చేసి, ఈ నెల చివరి వారంలో రంగారెడ్డి జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి అస్మిత ఖే లో ఇండియా ఉమెన్స్ ఘూటింగ్ బాల్ క్రీడలకు పంపుతామని బి.గోపాలం తెలిపారు. ఈ ఉమ్మడి



జిల్లా స్థాయి ఘూటింగ్ బాల్ క్రీడలను రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యక్షుడు, గద్వాల జిల్లా డివోఎస్ఓ కృష్ణుడు ప్రారంభిస్తారని బి.గోపాలం తెలిపారు. ఈకార్యక్రమములోప్రెసిడెంట్ సత్య ఆంజనేయులు,సెక్రటరీ రమేస్ కుమార్ పాల్గొన్నారు.

# నవ వధూవరులను ఆశీర్వదించిన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్





హుజురాబాద్ నవంబర్ 13 న్యూస్ ఈరోజు కరీంనగర్ రాజేశ్వరి కన్వెన్షన్ హాల్లో విజయపాల్ రెడ్డి ఏ ఎస్ డబ్ల్యూ ఓ హుజూరాబాద్ కూతురి వివాహంలో నవ వధూవరులను అక్షితలు వేసి ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ డబ్ల్యు ఓ ఎల్ శ్యాంసుందర్రావు, ఎం.మురలీధర్ రావు, బి రవీందర్ రిటైర్డ్ హెచ్ డబ్ల్యు ఓ కె భాస్కర్ రెడ్డి డీఏస్సిడి ఓ రిటైర్డ్. కే బిక్షపతి రిటైర్డ్ ఎస్ డబ్ల్యూ, హెచ్ నరేందర్ రిటైర్డ్ హెచ్ డబ్ల్యు ఓ, రాజమౌళి ఏఎస్ డీఓ రిటైర్డ్. మధుసూదన్, కమలాకర్ రావు. రిటైర్డ్ హెచ్ డబ్ల్యు ఓ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించినారు..

# తిరువూరులో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు వారిచే జరిగిన - ఆధ్యాత్మిక ప్రవచన సభ





**నివాస్ న్యూస్:నవంబర్.14 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా**

బుధవారం రాత్రి తిరువూరు గరల్స్ హై స్కూల్ గ్రౌండ్ నందు జరిగిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు వారిచే జరిగిన ఆధ్యాత్మిక ప్రవచన సభకు తరలి వచ్చిన నియోజకవర్గ హిందూ బంధువులు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు వారు సృష్టి గురించి సృష్టిలో దేవాది దేవతలు.దేవుళ్ళ గురించి అదే విధముగా శ్రావణమాసంతో ఉన్న తోబుట్టువుల అను బంధాల గురించి ఇంకా అనేక అంశాలతో కూడిన ప్రవచనాలను భక్తులకు కనువింపుగా వివరించి భక్తులకు హృదయ జ్ఞాన నేత్రాలు తెరిపించేలా బోధించారు.

# గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉద్దీపకం దోహదం చేస్తుంది : ఐటిడిఎ ఏ సి ఎం ఓ కీసరి రమేష్

## ఉత్ప్రేరకంగా ఉద్దీపకం పుస్తకం

## ప్రాథమిక విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులదే కీలక పాత్ర

**నివాస్ న్యూస్ సుజాతనగర్**

సుజాతనగర్ మండలం ఆశ్రమ ఉన్నత పాఠశాల సర్వారం ను సందర్శించిన ఐటిడిఏ భద్రాచలం అకాడమిక్ మానిటరింగ్ సెల్ అధికారి కె .రమేష్ ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై పలు సూచనలు చేశారు. అదేవిధంగా కెరియర్ గార్డెన్స్ పై విద్యార్థుల భవిష్యత్తు కార్యాచరణ ఎలా ఉండాలో విపులంగా వివరించారు. అదేవిధంగా విద్యార్థుల నోట్ బుక్స్, సిలబస్ కవరేజ్ తెర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఐఎఎస్ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉద్దీపకం పుస్తకంతో మెరుగుపడతారని ఆలోచనతో పంపిణీ చేయడం జరిగిందని దానిని తూచా తప్పకుండా పారదర్శకంగా విద్యార్థులకు బోధించాలని అన్నారు.విద్యార్థులకు అందించే భోజన సదుపాయం మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు డైనింగ్ హాల్ మరియు బెడ్స్ గురించి పై అధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో హెచ్ ఎం డి సునీత, పద్మ, శ్రీనివాస్, సైదులు,వీరభద్రమ్మ, తార చంద్, నాగు,రమణమ్మ, శారద, రాంబాబు బాబు, వార్డెన్ రమేష్, ఉషా సి హతిరామ్, రమేష్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం హైదరాబాద్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 13**

భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్రస్థానంలో ఉన్న హైదరాబాద్ నగరం ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానం అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ఢిల్లీలో జరిగిన యూఎస్ – ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సు (USISPF)) లో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా, పెట్టుబడులకు మరియు పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ప్రధాన ద్వారం అని తెలిపారు. జీసీసీలకు (జి సి సి ఎస్) గమ్యస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ముఖ్యమంత్రి , అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో 'భారత్ ఫ్యూచర్ సిటీ' భారత్‌లోనే అత్యాధునిక నగరంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయ్, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరిగా హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని అన్నారు. డ్రైపోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ఓ ఆర్ ఆర్ / ఆర్ ఆర్ ఆర్. మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. చైనా ప్లస్ వన్ మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే, తక్కువ ఖర్చుతో, సులభమైన వీసా విధానాల ద్వారా గ్లోబల్ సౌత్ విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ప్రపంచస్థాయి విద్యాసంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని,




హైదరాబాద్‌లో ఆ ట్రెండ్‌ను మార్చాలని తాము అనుకుంటున్నామని, ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి సంస్థల పేర్లను ఇవ్వాలన్న ఆలోచన ఉందని ముఖ్యమంత్రి, తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ (Telangana Rising 2047 Vision) ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి లక్ష్యానికి, తెలంగాణ రైజింగ్ 2047 విజన్ కు (USISPF) సదస్సులో విశేష స్పందన లభించింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరిస్తూ సాగిన ముఖ్యమంత్రి. ప్రసంగం అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించదగినదిగా ఉందని, తెలంగాణ ప్రభుత్వ ప్రణాళికలు, భవిష్యత్ ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉన్నాయని టెక్ దిగ్గజం సిస్కో మాజీ సీఈఓ జాన్ ఛాంబర్స్ ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు యు ఎస్ ఐ ఎస్ పి ఎఫ్ సభ్యులలో అత్యధికులు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు ( Telangana Rising Global Summit) కు హాజరవుతారని, తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకునేందుకు ఆసక్తిగా ఉన్నామని USISPF అధ్యక్షుడు డాక్టర్ ముఖేష్ ఆఘీ గారు తెలిపారు.

# గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్,పీఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేయాలని టిపిటిఎఫ్ డిమాండ్

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి: రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు

**నివాస్ న్యూస్ భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెంమండలంలో గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయులు,సిబ్బంది సమస్యల పరిష్కారానికై టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మొదటి దశ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆర్లగూడెం,రామచంద్రునిపేట, రేగుపల్లి%-%2, కొత్తపల్లి, నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాలల వద్ద ఉపాధ్యాయులు,సిఆర్టీలు, డైలీ వేజెస్ వర్కర్లు ఫ్లెక్సీలు, ప్లకార్డులు,కరపత్రాలతో నినాదాలు చేస్తూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు మాట్లాడుతూ..గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్, పీఈటీ పోస్టులను ఇతర శాఖల మాదిరిగా స్కూల్ అసిస్టెంట్లుగా అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని, 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న సిఆర్టీల సేవలను రెగ్యులరైజ్ చేసి టైం స్కేల్ మంజూరు చేయాలని,30 సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తున్న డైలీ వేజెస్ వర్కర్ల సేవలను కూడా రెగ్యులరైజ్ చేయాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలు మరియు ఉన్నతీకరించిన పాఠశాలలకు తక్షణమే రెగ్యులర్ టీచర్ పోస్టులు క్లాస్ ఫోర్త్ ఉద్యోగాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యాశాఖ మాదిరిగా గిరిజన సంక్షేమ




శాఖలో కూడా బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, అన్ని పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా సిబ్బంది పోస్టులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్లు ఎస్. శ్రీనివాసరావు,పి.లక్ష్మయ్య, మండల అధ్యక్షులు కె. వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి బి.రవి,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏ. రామచందు,ఇతర నాయకులు టి. వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, పాపారావు, హరిలాల్, కోటేశ్వరరావు,సైదులు, రాధాకృష్ణ, గోపాలకృష్ణ, ప్రతాప్సింగ్,శివప్రసాద్, హరికృష్ణ,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయొచ్చేమో కానీ మన ఆత్మలను కదిలించలేదు ఢిల్లీ పేలుడుపై ఇజ్రాయెల్ ప్రధాని వ్యాఖ్యలు


**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 13**

ఢిల్లీ కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందన ఉగ్రవాదం మన స్థైర్యాన్ని దెబ్బతీయలేదని వ్యాఖ్య ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించిన ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కష్టకాలంలో భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి తమ దేశం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా నెతన్యాహు స్పందించారు. "ప్రియ మిత్రుడు నరేంద్ర మోదీకి, ధైర్యవంతులైన భారత ప్రజలకు.. నేను, నా భార్య సారా, ఇజ్రాయెల్ ప్రజల తరఫున బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ దుఃఖ సమయంలో ఇజ్రాయెల్ మీకు అండగా నిలుస్తుంది" అని వివరించారు. భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికతలకు నిదర్శనాలని, శాశ్వత సత్యాలపై నిలబడినవని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయగలదేమో కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేదు. మన దేశాల



వెలుగు.. శత్రువుల చీకటిని మించి ప్రకాశిస్తుంది" అని నెతన్యాహు తన సందేశంలో ఉద్ఘాటించారు. ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ కూడా ఈ దాడిని ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ, ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# కొండా సురేఖపై కేసు విత్‌డ్రా చేసుకున్న నాగార్జున




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 13**

కొండా సురేఖ బహిరంగ క్షమాపణతో.. పరువునష్టం దావా కేసు ఉపసంహరించుకున్న నాగార్జున.

# ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్‌షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగించిన సీఎం చంద్రబాబు

**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 13**

విశాఖ అద్భుతమైన సాగర తీర నగరం, మంచి వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయి

అమెరికా వెలుపల గూగుల్ అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను విశాఖలోనే ఏర్పాటు చేస్తోంది

సబ్ సీ కేబుల్ కూడా ఈ ప్రాంతం నుంచే ఏర్పాటు అవుతోంది

గతంలో ఐటీని ఆంధ్రప్రదేశ్‌లో ప్రోత్సహించాం.

గూగుల్, ఆడోబ్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద సంస్థల సీఈఓలు భారతీయులే ఉన్నారు

ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఆర్థిక సంస్కరణల తర్వాత పరిస్థితులు అన్నీ మారిపోయాయి

జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయి. వాటికి అనుగుణంగా సంపద పెరగాల్సి ఉంది

దీని కోసం ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రకాల పరిశ్రమల్ని ప్రోత్సహిస్తున్నాం

ఇందులో భాగంగా భారత్ క్వాంటం మిషన్ ప్రారంభించింది.

దానిని అందిపుచ్చుకుని తొలి క్వాంటం వ్యాలీని ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం

అలాగే డ్రోన్లు కూడా పెద్దఎత్తున వినియోగంలోకి తెస్తున్నాం.

సివిల్ అప్లికేషన్లు, డిఫెన్సు రంగాల్లో వీటి తయారీ పెరగాలి. అందుకే ఏపీలో డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి ఉత్పత్తి చేయాలని నిర్ణయించాం

స్పేస్ అప్లికేషన్లు కూడా రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఏపీలో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం

ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ ప్రాధాన్యం కూడా గణనీయంగా పెరిగింది. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో మేం బలంగా ఉన్నాం

అలాగే పోర్టు రవాణా రంగంలో ఏపీలో పెద్దఎత్తున పోర్టులను నిర్మిస్తున్నాం

రైల్వే నెట్వర్క్ కూడా పోర్టులు, ఎయిర్ పోర్టులు, దేశంలోని వివిధ నగరాల్ని అనుసంధానం చేస్తోంది

గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్ 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

అందులో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని ప్రయత్నిస్తున్నాం.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానాన్ని అమలు చేసి యుద్ధ ప్రాతిపదికన అనుమతులు ఇస్తున్నాం




కేవలం 45 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేసి త్వరితగతిన ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నాం

గూగుల్ కూడా రెండు మూడు రోజుల్లో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించబోతోంది. వారికి కూడా చాలా కొద్ది రోజుల్లోనే అనుమతులిచ్చాం

ప్రోత్సాహకాలు, వేగంగా అనుమతులు ఇవ్వటంలో ఏపీకి పోటీ లేదు.

పెట్టుబడులతో ముందుకు వస్తే చాలు ఎస్కార్ట్ ఆఫీసర్‌ను నియమించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా సహకరిస్తాం

ప్రపంచ మార్కెట్‌లో ప్రవేశించడానికి ఆంధ్రప్రదేశ్ గేట్ వే గా ఉంటుంది

ఏపీలో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి.

పారిశ్రామిక ఉత్పత్తులు, విద్య, వైద్యం, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉంది

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, కాస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీకి సాటి లేదు

వీటిని ఉపయోగించుకోవాలని యూరోప్ దేశాల్లోని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను

2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థాయి దేశంగా మారుతుంది, అందులో ఏపీ ముందుంటుంది : సీఎం చంద్రబాబు

# విశాఖలో10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా సిఐఐ సదస్సు

**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 13**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి కీలక వేదికగా నిలవనున్న 30వ భాగస్వామ్య సదస్సు విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం, భారత పరి శ్రమల సమాఖ్య (సీఐఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిన్న రాత్రే విశాఖకు చేరుకున్నారు. గురువారం నుంచి శనివారం వరకు మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో పలు దేశాల ప్రతినిధులు, దిగ్గజ పారిశ్రామికవేత్తలతో కీలక సమావేశాలు, ఒప్పందాలు, శంకుస్థాపనలు జరగనున్నా యి. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టు బడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది.

గురువారం 10 గంటలకు నోవోటెల్‌లో జరిగే 'ఇండియా-యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్' సమావేశంతో సీఎం కార్యక్రమాలు ప్రారంభమ వుతాయి. యూరోపియన్ పెట్టుబడులు, గ్రీన్ షిఫ్ట్, సస్టైయినబుల్ ఇన్నోవేషన్ వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. అనంతరం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతి నిధులతో పాటు ఎస్పీపీ పంప్స్, రెన్యూపవన్, మురుగప్ప గ్రూపు, హీరో ఫ్యూచర్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు.

శుక్రవారం అధికారికంగా సదస్సు ప్రారంభమైన తర్వాత 'టెక్నాలజీ, ట్రస్ట్ అండ్ ట్రేడ్' అనే అంశంపై చర్చాగోష్ఠి జరగనుంది. మధ్యాహ్నం 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సదస్సులో సీఎం చంద్రబాబు ప్రసం గించి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఏఐ ఎలా దోహదపడుతుం దో వివరిస్తారు.

ఈ రోజే విజయవాడ నుంచి సింగపూర్‌కు నేరుగా విమాన సర్వీసులు నడిపేందుకు సింగపూర్ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకోనున్నారు.సాయంత్రం విశాఖలో లులూ గ్రూప్




నిర్మించనున్న నూ తన మాల్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేస్తారు.

సదస్సు చివరి రోజైన శనివారం కూడా పలు కీలక కార్యక్రమాలు జరగనున్నాయి. రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టు లకు ముఖ్యమంత్రి శంకు స్థాపన చేస్తారు. ముఖ్యం గా, టెక్ దిగ్గజం గూగుల్ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్‌కు కూడా ఇదే రోజు శంకుస్థాపన చేయడం విశేషం. అనంతరం బహ్రెయిన్, న్యూజిలాండ్, కెనడా, జపాన్ దేశాల ప్రతినిధులతో భేటీ అవుతారు.

వరల్డ్ ఎకనమిక్ ఫోరానికి చెందిన 'సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్'ను కూడా ప్రారంభిస్తారు. సాయంత్రం పలు సంస్థలతో అవగాహన ఒప్పందాల ఎంఓయూ,కార్యక్రమం ఉంటుంది. సదస్సు ముగింపులో మీడియా సమావేశం నిర్వహించి, సాధించిన ఫలితాలను సీఎం వివరిస్తారు.

# విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 13**

మంత్రి లోకేష్ కు ఘనస్వాగతం పలికిన కూటమి ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు విశాఖ విమానాశ్రయం నుంచి నోవాటెల్ హోటల్ కు చేరుకోనున్న మంత్రి నారా లోకేష్ నోవాటెల్ లో హోటల్ లో సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి రెన్యూ పవర్ సంస్థతో ఎంవోయూ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి విశాఖ ఐటీ హిల్స్ లో పలు ఐటీ కంపెనీలతో పాటు రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్.

# భూమి లీజు కాలపరిమితి 66 ఏళ్లకు పెంపు

అమరావతి బ్యూరో : నియోజకవర్గ, మండల కేంద్రాల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన పార్టీలకు భూములు లీజుపై కేటాయించే ఉత్తర్వులను ప్రభుత్వం సవరించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 2017లో విడుదల చేసిన ఉత్తర్వుల్లో అర్హత కలిగిన పార్టీలకు నియోజకవర్గ, మండల కేంద్రాల్లో 0.30 ఎకరాల భూమిని 33 ఏళ్ల లీజు ప్రాతిపదికన కేటాయించడం, అనంతరం పార్టీ మనుగడలో ఉంటే లీజును

# డీజీపీకి కేటీఆర్ క్షమాపణ చెప్పాలి: పోలీసు అధికారుల సంఘం డిమాండ్

**డీజీపీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదన్న పోలీసు అధికారుల సంఘం**
**పోలీసు శాఖ నిష్పక్షపాతంగా పని చేస్తోందని వెల్లడి**
**సంస్కారయుతంగా, సభ్యతతో ప్రశ్నించాలని సూచన**



**హైదరాబాద్, నివాస్ న్యూస్ నవంబర్ 13**

తెలంగాణ రాష్ట్ర డీజీపీని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం ఖండించింది. డీజీపీ శివధర్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదని సంఘం పేర్కొంది. గతంలో ఎన్నడూ లేనంత అప్రమత్తతతో పోలీసు వ్యవస్థ పనిచేస్తోందని తెలిపింది. రాష్ట్ర పోలీసు విభాగం చట్టానికి, ప్రజలకు ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేసింది. పోలీసు శాఖ నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తిస్తోందని సంఘం పేర్కొంది. కేటీఆర్ ప్రస్తావించిన అన్ని ఘటనల్లో చట్ట ప్రకారం, నిష్పక్షపాతంగానే కేసులు నమోదు చేసినట్లు పోలీసు అధికారుల సంఘం తెలిపింది. డీజీపీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ ఉపసంహరించుకుని, పత్రికా ముఖంగా క్షమాపణ కోరాలని డిమాండ్ చేసింది. సంస్కారయుతంగా, సభ్యతతో ప్రశ్నించాలని గుర్తు చేస్తున్నట్లు పేర్కొంది. పోలీసు శాఖకు పింక్, రెడ్ బుక్ అంటూ ఏమీ లేవని, తమకు ఉన్నదల్లా పోలీసు బుక్ మాత్రమేనని, చట్ట ప్రకారం నడుచుకోవడమే తమ విధి అని డీజీపీ శివధర్ రెడ్డి ఇటీవల అన్నారు. డీజీపీ చేసిన వ్యాఖ్యలను విమర్శిస్తూ, కేటీఆర్ ఉపయోగించిన భాషపై రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది.

# ఇకపై పోలీసులు ఎవర్ని అరెస్టు చేసిన లికిత పూర్వకంగా కారణం తెలపాల్సిందే..! సుప్రీంకోర్టు సంచలన తీర్పు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 13**

అరెస్టు అయిన నిందితుల రాజ్యాంగ హక్కులను పరిరక్షించే దిశగా దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలనాత్మక తీర్పును వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం.. ఎలాంటి నేరం కింద అరెస్టు చేసినా సరే, ఎలాంటి మినహాయింపులు లేకుండా అరెస్టుకు గల కారణాలను లిఖితపూర్వకంగా, నిందితుడికి అర్థమయ్యే భాషలోనే తెలియజేయాలని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని అధికరణం 22(1) ప్రకారం.. అరెస్టు చేసిన వ్యక్తికి అరెస్టు కారణాలు సాధ్యమైనంత త్వరగా తెలియజేయాలనే అంశాన్ని ఈ తీర్పు బలంగా సమర్థించింది. జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ 52 పేజీల తీర్పులో.. "ఇది ఏదో లాంఛనప్రాయంగా పాటించాల్సిన విధానం కాదు. ఇది పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక రక్షణ" అని స్పష్టం చేశారు. ముఖ్యంగా తనను ఎందుకు అరెస్టు చేశారో, తనపై మోపిన నేరారోపణల స్వభావం ఏమిటో నిందితుడికి తెలియాల్సిన అవసరం ఉందని ధర్మాసనం పేర్కొంది. ఈ జ్ఞానం మాత్రమే నిందితుడు న్యాయ సహాయం కోసం ప్రయత్నించడానికి, తనపై వచ్చిన ఆరోపణలకు తగిన విధంగా ప్రతిస్పందించడానికి వీలు కల్పిస్తుంది.

రిమాండ్‌కు 2 గంటల ముందు గడువు

సాధారణంగా అరెస్టు సమయంలోనే లిఖితపూర్వక కారణాలు ఇవ్వడం తప్పనిసరి. అయితే ప్రత్యేక పరిస్థితుల కారణంగా అరెస్టు సమయంలో కారణాలు తెలియజేయడం సాధ్యం కాకపోతే.. వాటిని రిమాండ్ కోసం న్యాయమూర్తి ఎదుట నిందితుడిని హాజరు పరచడానికి కనీసం రెండు గంటల ముందుగానైనా లిఖిత పూర్వకంగా అందజేయాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

ఈ గడువును పాటించడంలో విఫలం అయితే.. ఆ అరెస్టును, నిందితుడి రిమాండ్‌ను చట్టవిరుద్ధ చర్యగా పరిగణించే అవకాశం ఉంటుందని పేర్కొంది. ఈ తీర్పు ముంబయిలో 2024లో జరిగిన బీఎండబ్ల్యూ హిట్ అండ్ రన్ కేసులో నిందితుడు మిహిర్ రాజేశ్ షా దాఖలు చేసిన అప్పీలుపై వెలువడింది. తన అరెస్టుకు గల కారణాలను రాతపూర్వకంగా ఇవ్వలేదనే కారణంపై షా తన అరెస్టు చట్టబద్ధతను సవాలు చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన ఈ చారిత్రక తీర్పు అమలు కోసం, దీని ప్రతులను అన్ని హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్లకు, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు పంపించాలని సుప్రీం కోర్టు రిజిస్ట్రీని ధర్మాసనం ఆదేశించింది.

# హైదరాబాద్ లోని ఆర్టీసీ బస్ భవన్ లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తో సమావేశం అయిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 13

2021 నుంచి ఇప్పటి వరకు చిన్న చిన్న కారణాలతో డిస్మిస్ చేసిన డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర కార్మికులు 1,300 మందిని డిస్మిస్ చేశారని వారందరికీ తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని కోరిన జాగృతి అధ్యక్షురాలు

కవిత గారి కామెంట్స్

2021 నుంచి ఇప్పటి వరకు 1,300 మంది డ్రైవర్లు, కండక్టర్లను చిన్న చిన్న కారణాలతో ఉద్యోగాల నుంచి తొలగించారు

వారిలో 491 మందిని తిరిగి విధుల్లోకి తీసుకుంటామని గతంలోనే ఉత్తర్వులు ఇచ్చారు.. కానీ వారిని కూడా ఉద్యోగాల్లోకి తీసుకునే ఆలోచన లో సంస్థ లేనట్టుగా ఇప్పుడు సంస్థ ఎండీగారిని కలిసిన తర్వాత తెలిసింది

వెంటనే 491 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

మిగతా కార్మికుల విషయంలోనూ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి

ఆర్టీసీలో హైర్ బస్సులు, ఎలక్ట్రిక్ బస్సులు తీసుకుంటున్నారు.. వాటి డ్రైవర్లపై ఆర్టీసీకి నియంత్రణ ఉండటం లేదు

హైర్, ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ డ్రైవర్లే నడిపించేలా చర్యలు తీసుకోవాలి.. ఆర్టీసీ డ్రైవర్లు శిక్షణ పొందిన వాళ్లు.. ప్రైవేటు డ్రైవర్ల వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు..

ఆర్టీసీ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలి

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి.. అప్పుడే భద్రమైన ప్రయాణం ప్రజలకు, ఉద్యోగ భద్రత కార్మికులకు ఉంటుంది

# ఢిల్లీ పేలుడు కేసులో కీలక మలుపుకాన్పూర్‌లో మరో డాక్టర్ అరెస్ట్!

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 13**

ఎర్రకోట పేలుడు కేసులో కాన్పూర్‌లో డాక్టర్ ఆరిఫ్ అరెస్ట్ గతంలో పట్టుబడిన మహిళా డాక్టర్ షాహీన్‌తో నిరంతర సంప్రదింపులుషాహీన్ ఫోన్ రికార్డుల ఆధారంగా ఆరిఫ్‌ను అదుపులోకి తీసుకున్న ఏజెన్సీలు ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌తో ఈ పేలుడుకు సంబంధాలపై ఆరా పేలుడు జరిగిన రోజు నుంచి మరో కశ్మీరీ డాక్టర్ అదృశ్య0 దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడు కేసు విచారణలో కీలక పురోగతి చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్), ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో కాన్పూర్‌లోని కార్డియాలజీ ఇనిస్టిట్యూట్ నుంచి డాక్టర్ మహమ్మద్ ఆరిఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో గత వారం అరెస్టయిన లక్నోకు చెందిన మహిళా డాక్టర్ షాహీన్‌తో ఆరిఫ్ నిరంతరం టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. విచారణ వర్గాల సమాచారం ప్రకారం, డాక్టర్ షాహీన్ ఫోన్ రికార్డులను పరిశీలించినప్పుడు ఆరిఫ్ పేరు వెలుగులోకి వచ్చింది. జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్‌కు చెందిన ఆరిఫ్ నీట్-ఎస్ఎస్ 2024 బ్యాచ్ విద్యార్థి. ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీలో అతను విద్యనభ్యసించినట్లు తెలిసింది గత వారం అరెస్టయిన డాక్టర్ షాహీన్ షాహిద్.. ఎర్రకోట పేలుడు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌కు మధ్య కీలక వ్యక్తిగా, ప్రధాన అనుసంధానకర్తగా ఉన్నట్లు ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి. జైష్-ఎ-మహమ్మద్ (జేఈఎం), అన్సార్ గజ్వత్-ఉల్-హింద్ (ఏజీయూహెచ్) అనే రెండు ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న ఫరీదాబాద్



మాడ్యూల్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు ఛేదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఫరీదాబాద్‌లోని ధౌజ్ గ్రామంలో అద్దెకు తీసుకున్న ప్రాంగణంలో భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకుని, డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ గనాయ్‌ను అధికారులు అరెస్ట్ చేశారు. మరోవైపు, కశ్మీర్‌కు చెందిన మరో డాక్టర్ నిసార్-ఉల్-హసన్ పేలుడు జరిగిన రోజు నుంచి కనిపించకుండా పోయాడు. ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం అతడిని ఉద్యోగం నుంచి తొలగించగా, ఆ తర్వాత అల్-ఫలా యూనివర్సిటీ అతడిని నియమించుకుంది.

# వీధి కుక్కల దాడిలో చూపు కోల్పోయిన మూడేళ్ల చిన్నారి



**రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 13**

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో పాఠశాల నుండి వస్తున్న జ్యోతి, జనార్దన్ దంపతుల కొడుకు రిత్విక్(3) అనే బాలుడిపై దాడి చేసిన వీధి కుక్కలు ఈ దాడిలో రిత్విక్ ఎడమ కన్ను తీవ్రంగా గాయపడగా, చికిత్స నిమిత్తం హైదరాబాద్ నగరంలోని సరోజినీదేవి కంటి ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు బాలుడి కన్ను పరీక్షించి కంటి చూపు పోయినట్టు నిర్ధారించిన వైద్యులు, దీంతో తీవ్ర ఆవేదనకు గురైన చిన్నారి తల్లిదండ్రులు రిత్విక్‌పై దాడి చేసిన రోజే వీధి కుక్కలు మరో చిన్నారిపైన కూడా చేశాయని, ఇప్పటికైనా ప్రభుత్వం వీధి కుక్కల నియంత్రణను చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్న గ్రామస్తులు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం రోజు విచారణ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 13**

తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణకు మరింత గడువు కావాలని పిటిషన్ వేసిన స్పీకర్ కార్యాలయం అన్ని కేసులను సోమవారం విచారణ జరపనున్న సుప్రీంకోర్టు.

# గుంటూరు వైసీపీ నేత అంబటి రాంబాబుపై కేసు నమోదు.




**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 13**

పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని.. పోలీసులను బెదిరించారని అంబటి రాంబాబుపై కేసు నమోదు. రాంబాబుతో పాటు పలువురు వైసీపీ నేతలపై పట్టాభిపురం ఠాణాలో కేసు.. BNS 132, 126(2), 351(3), 189(2), రెడ్ విత్ 190 సెక్షన్ల కింద కేసు నమోదు. అనుమతి లేకుండా ప్రదర్శన నిర్వహించి ట్రాఫిక్ కు ఆటంకం కలిగించారని కేసు.. భారీ ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అసౌకర్యం కలిగించారని పోలీసుల చర్యలు.

# చిత్తూరు జిల్లా కుప్పం మండలం కూర్మానిపల్లి వద్ద ఏనుగుల దాడి.




**చిత్తూరు జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 13**

ఏనుగుల దాడిలో రైతు కిట్టప్ప(70) మృతి. పొలం వద్ద రాత్రి కాపలా కాస్తుండగా రైతుపైదాడి చేసినఏనుగులు.ఘటనాస్థలినిపరిశీలించిన అటవీ అధికారులు, పోలీసులు.

# భోగాపురంలో రహస్య భూ సర్వే

విజయనగరం ప్రతినిధి : భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు చుట్టుపక్కల ప్రాంతంలో రహస్య భూ సర్వే జరుగుతోంది. వీఎంఆర్‌డిఎ ఆధ్వర్యాన రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా జాతీయ రహదారికి, ఎయిర్‌పోర్టు రహదారులకు సమీపంలోగల భూములను గుర్తించేందుకు వీఎంఆర్‌డిఎ ఆధ్వర్యాన ప్రత్యేక బృందాన్ని నియమించింది. ఎంత భూమి దొరికితే అంత గుర్తించాలని రెవెన్యూ, సర్వే సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది. మూడు పంటలు పండే వ్యవసాయ భూమి అయినా, కోనసీమను తలపించే కొబ్బరి తోటలైనా, చివరకు పేద రైతుకున్న పది సెంట్ల భూమైనా లాక్కొని లేఅవుట్లు వేయాలని నిర్దేశించింది. అక్కడక్కడా భౌతిక పరిస్థితులు ఆటంకంగా మారినా కనీసం 20 ఎకరాలు ఉన్న ప్రతి ప్రదేశాన్ని ల్యాండ్ పార్శిల్ చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.


# తిరుపతి కల్తీ నెయ్యి కేసులో నేడు సిట్ విచారణకు వై.వీ.సుబ్బారెడ్డి.



**తిరుమల నివాస్ న్యూస్ నవంబర్ 13**

విచారణకు హాజరు కావాలని వై.వీ.సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు. నేడు విచారణకు హాజరుకానున్న టీటీడీ మాజీ ఛైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి.

# 32 కార్లతో సీరియల్ అటాక్కు కుట్ర?



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 13**

ఢిల్లీ బ్లాస్ట్ దర్యాప్తులో సంచలన విషయాలు బయటపడుతున్నాయి. పేలుడు పదార్థాల తరలింపునకు, బాంబుల డెలివరీకి 32 కార్లను టెర్రరిస్టులు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. బాబ్రీ మసీదును కూల్చిన రోజు(DEC 6) సీరియల్ అటాక్కు కుట్ర చేసినట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. ఢిల్లీలోని 6 లొకేషన్లు సహా దేశంలోని పలు ప్రాంతాలను టార్గెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 4 కార్లను అధికారులు గుర్తించారని సమాచారం.

# 30 ఏళ్లు వచ్చినా పెళ్లి కావడం లేదని ఆవేదనతో యువకుడి ఆత్మహత్య



**హన్మకొండజిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 13**

హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో తన పెద్ద కుమారుడు నరేష్(32)కి, గత నాలుగేళ్లుగా పెళ్లి సంబంధాలు చూస్తున్న బూర సురేందర్, రమ దంపతులు అమీర్‌పేట్ ప్రాంతంలో ఒక బట్టల షాపులో పని చేస్తున్నందుకు పిల్లను ఇవ్వడానికి ఎవరూ ముందుకు రావడం లేదని గత కొన్ని రోజులుగా తీవ్ర ఆవేదనకు గురైన నరేష్ ఈ క్రమంలో ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు.

# ఏపీలో మహిళలకు ఉచిత బస్స పథకానికి నిధులు విడుదల




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 13**

రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేసిన సర్కార్ ఆగస్టు 15 నుంచి అక్టోబర్ వరకు అయిన ఖర్చు చెల్లింపు

# విశాఖ రేపు, ఎల్లుండి విశాఖలో సీఐఐ ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు.

విశాఖ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 13 పార్టనర్షిప్ సమ్మిట్ కు ముందుగా ఇవాళ దేశంలోని ప్రముఖ కంపెనీల ఛైర్మన్లు, సీఈఓలు, విదేశీ రాయబారులతో భేటీ కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.




1. సాయంత్రం సీఎం చంద్రబాబు సమక్షంలో వివిధ కంపెనీలతో ఎంఓయూలు చేసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం.
2. ఉదయం 10 గంటలకు నోవోటెల్ హొటల్ లో ఇండియా – యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కానున్న సీఎం చంద్రబాబు.
3. 'పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ ఇండియా – యూరోప్ కోపరేషన్ ఫర్ సస్టెయినబుల్ గ్రోత్' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం.
4. రౌండ్ టేబుల్ సమావేశంలో గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై పారిశ్రామిక ప్రతినిధులతో సీఎం చర్చలు.
5. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో భేటీకానున్న సీఎం చంద్రబాబు.
6. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్ ఎండీ అలోక్ కిర్లోస్కర్, రెన్యూ పవర్ ఛైర్మన్ సుమిత్ సిన్హా, యాక్షన్ టెసా గ్రూప్ ఛైర్మన్ ఎన్ కె అగర్వాల్ భేటీకానున్న సీఎం.
7. మురుగప్ప గ్రూప్ ఛైర్మన్ అరుణ్ అలగప్పన్, కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎండీ శంకర్ సుబ్రహ్మణియన్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఛైర్మన్ రాహుల్ ముంజాల్ తో సీఎం సమావేశాలు.
8. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం.
9. అనంతరం సీఐఐ నేషనల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశానికి హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

# విస్సన్నపేటలో కోడి కత్తుల తయారు దారులను అరెస్ట్ చేసిన పోలీస్ అధికారులు

నివాస్ న్యూస్:నవంబర్.14 విస్సన్నపేట ప్రతినిధి మెహర్ బాబా ఎన్టీఆర్ జిల్లా,విజయవాడ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు,ఐపీఎస్ ఆదేశాల మేరకు,డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బీ.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వై.ప్రసాదరావు పర్యవేక్షణలో,తిరువూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే.గిరిబాబు,విస్సన్నపేట సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ,విస్సన్నపేట పిఎస్ఐ కె.ఉమామహేశ్వర్ రెడ్డి తదితర సిబ్బందితో కలిసి ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా విస్సన్నపేట గ్రామంలో అక్రమంగా కోడి కత్తులు తయారు చేస్తున్న నడకుదురు సర్వేశ్వరరావు,జవ్వాజి సురేంద్ర, నడకుదురు చంద్రశేఖర్ లు నిర్వహిస్తున్న కొలిమిపై రైడ్ చేసి, మొత్తం 400.కోడి కత్తులు మరియు కత్తులు తయారు చేసే మోటార్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై సంబంధిత చట్టపరమైన నిబంధనల ప్రకారం కేసు నమోదు చేయబడింది. ఈ



సందర్భంగా పోలీస్ అధికారులు ఇటువంటి అక్రమ కోడి పందేలలో పాల్గొనడం,కోడి కత్తులు తయారు చేయడం,అమ్మడం లేదా ఉపయోగించడం చట్ట విరోధమని. ఈ విధమైన అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన పోలీస్ అధికారులు.

# చాగంటి కోటేశ్వర రావు నైతిక విలువలు-ధర్మ సంరక్షణ గూర్చి విద్యార్థులకు-ప్రేరణాత్మక వ్యక్తిత్వ వికాస ప్రసంగం

**పముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు!**
**చాగంటి మధుర అనుభూతి ప్రవచనములు!**

నివాస్ న్యూస్:నవంబర్.14 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా తిరువూరు పట్టణంలో వాహిని ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త ప్రభుత్వ నైతిక విలువల ప్రవచనములు ఈ కార్యక్రమంలో చాగంటి కోటేశ్వరరావు బోధనలో కని పెంచిన అమ్మ – నాన్న,విద్యా బుద్ధులు నేర్పిన గురువు, ఈ ముగ్గురిని జీవితాంతం మరువ వద్దని సూచించారు. పిల్లలకు ఏ కష్టం వచ్చినా గుండెల్లో పెట్టుకుని చూసేది తల్లి,దండ్రులు మాత్రమేనని వారి రుణం ఎప్పటికీ తీర్చు కోలేనిదని అన్నారు. అమ్మ చేతి వంటను మించిన అమృతం మరెక్కడా లభించిందని, బయట తిళ్ళు తినకుండా ప్రతి ఒక్కరూ ఉదయాన్నే పెరుగు అన్నం తింటే ఏటువంటి అలసట లేకుండా ఆరోగ్య కరంగా ఉంటారని తన చిన్ననాటి అనుభూతులను విద్యార్థులకు వివరించారు. ఎందరో మహనీయులు ఎన్నో కష్టాలను అనుభవించి తమ,తమ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని,వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని చాగంటి బోధించారు. అబ్దుల్ జే కలాం,టంగుటూరి ప్రకాశం పంతులు,డాక్టర్ భీమ్ రావు అంబేడ్కర్,సర్వేపల్లి రాధాకృష్ణ,ప్రపంచ ప్రఖ్యాత కాన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడు చిన్న తనంలో ఎదుర్కున్న ఇబ్బందులు,ఎదిగిన తీరు,సాధించిన విజయాలు దేశానికి స్ఫూర్తి దాయకం అని చాగంటి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలెండ్ దేశ మహిళ తన జీవితంలో ఎదుర్కున్న కష్టాలను వివరించి నోబుల్ గ్రహీతగా ఆమె ఎదిగిన తీరు,చివరికి ఆమె మరణం గూర్చి చెపుతున్న తీరు ప్రతి ఒక్కరి కంట నీరు తెప్పించింది. మీలో ఎందరో భవిష్యత్తులో కలెక్టర్లు,వైద్యులుగా మంచి స్థాయికి చేరుకుంటారని ఏ పరిస్థితుల్లో కూడా విలువల్ని మరువ వద్దని నైతిక విలువలను బోధించారు. రామాయణ,భాగవతం



గ్రంధాలు ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్నత విలువలు ఉత్తమ మార్గంలో ఉన్నత స్థాయికి చేరుస్తాయని చాగంటి తెలిపారు. సుమారు 2.గంటలు పాటు సాగిన చాగంటి వారి ప్రవచనం పిన్ డ్రాప్ సైలెంట్ గా ఆద్యంతం ఆసక్తి దాయకం గా ఇంకా వినాలి అనేలా సాగింది అనటంలో అతి శయోక్తి లేదు. పట్టణ ప్రముఖులు,పోలీసు అధికారులు సుమారు మూడు వేల మంది విద్యార్థిని,విద్యార్థులు,అధ్యాపకులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొని చాగంటి వారి ప్రవచనం విని తరించారు.

# జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి రామగురుస్వామి పాదయాత్ర స్వామిని కలిశారు.

సంగారెడ్డి, నోవోంబర్ 13,నివాస్ న్యూస్...పాదయాత్ర స్వాములను కలిసిన శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి సంగారెడ్డి నుండి తిరుపతి కాణిపాకం అరుణాచలం మీదుగా శబరిమల వరకు పాదయాత్రగా వెళ్తన్న రాము గురుస్వామి ఆధ్వర్యంలోని పాదయాత్ర స్వాముల బృందాన్ని గురువారం తమిళనాడు రాష్ట్రంలోని వేదసందూర్ వద్ద జ్యోతిర్వాస్తు విద్యాపీఠ వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి కలిశారు. కేవలం నడక ద్వారా ప్రయాణం చేసి దైవాన్ని దర్శిస్తే దాన్ని తీర్థయాత్ర అంటారని ఆయన తెలిపారు.




ఇప్పటివరకు 1250 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న స్వాములను ఆయన అభినందించి ఆశీర్వదించారు. ఇంకా 250 కిలోమీటర్లు ప్రయాణం పూర్తి చేసుకొని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని దిగ్విజయంగా సంగారెడ్డి చేరుకోవాలని మహేశ్వర శర్మ సిద్ధాంతి స్వాములకు తన ఆశీస్సులు అందజేశారు.

# 14 నుంచి దివ్యాంగులకు ‘సదరం’ స్లాట్ల బుకింగ్ పునఃప్రారంభం

**డిసెంబరు వరకు కొనసాగింపు**
**తొలిసారిగా ఉచిత సేవలకు శ్రీకారం**
**మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 13

దివ్యాంగుల కోసం ‘సదరం’ కింద స్లాట్ల బుకింగ్ ఈనెల 14 నుంచి (శుక్రవారం) నుంచి పునఃప్రారంభించనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. సాంకేతిక కారణాలతో గత సెప్టెంబరు నెలాఖరు నుంచి నిలిచిన స్లాటు బుకింగ్ లు శుక్రవారం నుంచి ప్రారంభించి, డిసెంబరు నెలాఖరు వరకు కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికే నిరీక్షణ జాబితా (వెయిటింగ్ లిస్టు)లో వేచి ఉన్న సుమారు 10 వేల మందికి స్లాటు బుకింగ్ ఖరారులో తొలి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఆ తరువాత కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి స్లాట్లు (తేదీ, సమయం) ఇస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారంనాడొక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు స్లాట్ బుకింగ్‌కు రూ.40, జారీ చేసిన సర్టిఫికెట్ ముద్రణకు రూ.40 చొప్పున ఫీజులు వసూలు చేసేవారు. దివ్యాంగుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఇకపై ఫీజులు తీసుకోకూడదని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. సదరం ( Software for Assessment of Disabled for Acces Rehabilitation and Empowerment-SADAREM ) కింద సామాజిక ఆసుపత్రుల్లో ప్రతి సోమవారం, ప్రాంతీయ, జిల్లా, బోధనాసుపత్రుల్లో ప్రతి మంగళవారం దివ్యాంగులకు వైద్యుల ద్వారా వైకల్య నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని మంత్రి పేర్కొన్నారు. దీని ప్రకారం డిసెంబరు నెలాఖరునాటికి 31,050 మందికి వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తామని తెలిపారు. ఇంతకుముందు 112 ఆసుపత్రుల్లో పరీక్షలు జరపగా.. ఈ సారి అదనంగా మరో ఆరు ఆసుపత్రులను ఈ జాబితాలో చేర్చామని వెల్లడించారు. వైద్యుల అందుబాటుకు అనుగుణంగా అసుపత్రులను ఖరారు చేసినట్లు చెప్పారు. కాళ్లు, చేతుల సమస్యలు (లోకోమోటర్), కంటి చూపు మందగించడం, వినికిడి లోపం, మానసిక వైకల్యం, మందబుద్ధిలోపం కేటగిరిల్లో దరఖాస్తుదారులకు ఉన్న వైకల్య శాతాన్ని అనుసరించి వైద్యులు సర్టిఫికెట్లు




జారీ చేస్తారు. వీటికి అనుగుణంగా పింఛన్, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత లభిస్తుంది.

అప్పీల్ చేసుకునే వారికి కూడా పరీక్షలు

గతంలో వైకల్యం తక్కువగా నిర్ధారణ అయిన వారికి అప్పీల్ అవకాశాన్ని కల్పించగా 1,04,000 మంది అప్పీల్ చేసుకున్నారు. వీరిలో ఇప్పటివరకు 19,235 మందికి తిరిగి పరీక్షలు జరిపారు. మిగిలిన వారికి కూడా పరీక్షలు జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరీక్షలు ఆయా జిల్లాల కలెక్టర్లు ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో

ప్రతి బుధ, గురు, శుక్రవారాల్లో జరుగుతాయని సెకండరీ హెల్త్ డైరెక్టర్ (డియస్‌హెచ్) కె.వి.ఎన్. చక్రధర్ బాబు తెలిపారు. డిసెంబరు నెలాఖరు నాటికి అప్పీల్ చేసుకున్న వారందరికీ పరీక్షలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

జనవరి నుంచి 1.87 లక్షల మందికి రీ- అసెస్ మెంట్ పరీక్షలు

పింఛన్ పొందే వారిలో మిగిలిన 1.87 లక్షల మందికి రీ-అసెస్ మెంట్ పరీక్షలు జరపాల్సి ఉందని డియస్‌హెచ్ చక్రధర్ బాబు తెలిపారు. వీరికి జనవరి నుంచి రీ-అసెస్ మెంటు పరీక్షలు జరిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

# డిసెంబర్ 6న ఢిల్లీలో 6 చోట్ల పేలుళ్లకు జైషే కుట్ర.. పట్టుబడ్డ ఉగ్రవాదుల వెల్లడి

**బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకార దాడులకు ప్లాన్**
**సహచరులు పట్టుబడడంతోనే డాక్టర్ ఉమర్ ఆత్మాహుతి దాడి**
**1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదును కూల్చివేసిన కరసేవకులు**
**ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై వెనక**
**ఉగ్రవాదుల భారీ కుట్ర తాజాగా వెలుగులోకి వచ్చింది.**

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 13

బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకారంగా వచ్చే నెల 6న ఢిల్లీ – ఎన్సీఆర్ పరిధిలో ఆరేడు చోట్ల పేలుళ్లు జరపాలని ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు తేలింది. ఈ కుట్రను అమలు పరిచే క్రమంలో కారులో అసాల్ట్ రైఫిల్ తో ఓ డాక్టర్ పట్టుబడడం, మిగతా ఉగ్రవాదులనూ పోలీసులు అరెస్టు చేయడంతో పేలుళ్ల ప్లాన్ బెడిసికొట్టింది. సహచరులంతా పట్టుబడడంతో డాక్టర్ ఉమర్ మొహమ్మద్ ఎర్రకోట వద్ద కారులో ఆత్మాహుతి దాడి చేశాడని అధికారులు తెలిపారు. 1992 డిసెంబర్ 6న ఢిల్లీలోని బాబ్రీ మసీదును కరసేవకులు కూల్చివేసిన విషయం తెలిసిందే. రామజన్మభూమిలో మసీదు నిర్మించారనే ఆరోపణలతో కరసేవకులు ఈ కూల్చివేతకు పాల్పడ్డారు. దీనిపై పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్న జైషే మహ్మద్ సంస్థ పలుమార్లు హెచ్చరికలు జారీ చేసింది. బాబ్రీ కూల్చివేతకు ప్రతీకారంగా భారత్ లో పేలుళ్లకు పాల్పడతామని తెలిపింది. తాజాగా వచ్చే నెల 6వ తేదీన ఢిల్లీ – ఎన్సీఆర్ పరిధిలో పేలుళ్లకు ప్లాన్ చేసింది. పోలీసులకు పట్టుబడక ముందు ఉగ్రవాదులు ఢిల్లీలోని పలు ప్రాంతాలలో రెక్కీ నిర్వహించినట్లు తేలింది. ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ మహ్మద్ ఎరుపు




రంగు కారులో ఎర్రకోటతో పాటు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించాడని పట్టుబడిన ఉగ్రవాదులు వెల్లడించినట్లు సమాచారం. డాక్టర్లు కావడంతో వారిని ఎవరూ అనుమానించలేదని తెలుస్తోంది. ఈ క్రమంలోనే పేలుళ్లకు అవసరమైన ఐఈడీ సహా ఇతరత్రా ఏర్పాట్లను ఉగ్రవాదులు పకడ్బందీగా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కారులో అసాల్ట్ రైఫిల్ తో డాక్టర్ పట్టుబడడంతో ఈ ఉగ్రవాద డొంక కదిలిందని, మిగతా ఉగ్రవాదులు పట్టుబడడంతో పేలుళ్ల కుట్ర భగ్నమైందని అధికారులు వెల్లడించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రక్రియకు సర్వం సిద్ధం



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 13 శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ పక్కనే ప్రారంభ ం యూసఫ్ కూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఓట్ల లెక్కింపు కౌంటింగ్ కోసం మొత్తం 42 టేబుల్ ఏర్పాటు ఒకటో నెంబర్



పోలింగ్ పోలింగ్ బూత్ షేక్పేట డివిజన్ నుంచి ప్రారంభమైన ఎర్రగడ్డతో ముంగియనున్న కౌంటింగ్

# శ్రీవారి భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్ అందుబాటులోకి రానున్న ఏఐ చాట్‌బాట్!

**శ్రీవారి భక్తుల కోసం ఏఐ చాట్‌బాట్‌ను తేనున్న టీటీడీ**
**అమెజాన్ వెబ్ సర్వీసెస్‌తో కలిసి ఏర్పాటు**
**13 భాషల్లో అందుబాటులోకి రానున్న సేవలు**
**దర్శనం, వసతి, విరాళాల సమాచారం క్షణాల్లో తెలుసుకునే వీలు**
**ఫిర్యాదులు, అభిప్రాయాలు సులభంగా తెలిపే అవకాశం**

తిరుమల నివాస్ న్యూస్

నవంబర్ 13 శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మరో తీపికబురు అందించింది. టెక్నాలజీని వినియోగించుకుంటూ భక్తులకు మరింత మెరుగైన, సులభమైన సేవలు అందించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ టెక్ సంస్థ అమెజాన్ వెబ్ సర్వీసెస్ భాగస్వామ్యంతో త్వరలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత చాట్‌బాట్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించింది.

ఈ ఏఐ చాట్‌బాట్ ద్వారా భక్తులు శ్రీవారి దర్శనం, వసతి గదుల లభ్యత, విరాళాలు, ఇతర సేవలకు సంబంధించిన సమాచారాన్ని క్షణాల్లో పొందవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల సౌలభ్యం కోసం ఈ సేవలను ఏకంగా 13 భాషల్లో అందించనున్నారు. అంతేకాకుండా, భక్తులు తమ ఫిర్యాదులను, సలహాలు, సూచనలను కూడా ఈ చాట్‌బాట్ ద్వారా సులభంగా టీటీడీ దృష్టికి తీసుకెళ్లే




వెసులుబాటు కల్పించనున్నారు.

ఈ చాట్‌బాట్‌లో స్పీచ్ టు టెక్స్ట్, టెక్స్ట్ టు స్పీచ్ వంటి ఆధునిక సదుపాయాలు కూడా ఉండనున్నాయి. దీనివల్ల భక్తులు వాయిస్ కమాండ్ల ద్వారా కూడా సమాచారాన్ని పొందగలరు. ఈ అత్యాధునిక చాట్‌బాట్‌కు అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను ప్రముఖ ఐటీ దిగ్గజం టీసీఎస్ అభివృద్ధి చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, టీటీడీ పాలనలో పారదర్శకత పెంచడంతో పాటు, ఎస్వీబీసీ ఛానల్ ప్రసారాలను మరింత మెరుగుపరిచేందుకు కూడా చర్యలు చేపడుతోంది. ఈ కొత్త టెక్నాలజీ రాకతో భక్తులకు సమాచార సేకరణ మరింత సులభతరం కానుంది.

# ఇదిగో జమ్ము - కాశ్మీర్ ఎస్ఎస్పీ డా. జి.వి. సందీప్ చక్రవర్తి (ఐపీఎస్) జీవితంలో నుండి ఒక ప్రేరణాత్మక కథ

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 13

డాక్టర్ నుండి దళపతిగా ప్రజల కోసం ప్రాణం పణంగా పెట్టిన తెలుగు వాడు

తెలంగాణా నేలలో జన్మించిన సందీప్ చక్రవర్తి చిన్నప్పటి నుంచే చదువులో మేటి.

వైద్యుడిగా ఎదగాలని, ప్రాణాలు కాపాడాలని కలగన్నాడు.

అదే లక్ష్యంతో మెడికల్ చదివి ఎం.డి.డాక్టర్‌గా ఉద్యోగంలో చేరాడు.

కానీ ఒక రోజు ఒక ఘటన ఆయన ఆలోచన మార్చేసింది

ఒక చిన్న బాలుడు ఉగ్రదాడిలో చనిపోయిన వార్త విన్నప్పుడు

ప్రాణం కాపాడటం కంటే ప్రాణం కోల్పోయే పరిస్థితులు తొలగించడం పెద్ద సేవ” అని అనిపించింది.

అదే సమయంలో ఆయన మనసులో రాజ్యాంగం, అంబేద్కర్ విలువలు, దేశభక్తి కలిసిపోయి

వైద్య రంగం నుండి ప్రజా రక్షణ రంగంలోకి అడుగుపెట్టాడు.

జమ్ము – కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ఎదుర్కొన్న తెలుగు వీరుడు

ఐపీఎస్ గా ఎంపికై జమ్ము – కాశ్మీర్‌లో పోస్టింగ్ వచ్చింది.

అక్కడ ఉగ్రవాదం, చలి, ప్రమాదం, రాజకీయ ఒత్తిడి ౦ అన్నీ ఎదురయ్యాయి.

కానీ ఆయన భయపడలేదు.

పోలీసు సిబ్బందిలో ధైర్యం నింపుతూ “ప్రజల ప్రాణం రక్షించడం మన వృత్తి కాదు అది మన ధర్మం” అని చెప్పారు.

ఒకసారి ఆయన నేతృత్వంలో జరిగిన ఆపరేషన్‌లో

జైష్-ఎ-మొహమ్మద్ నెట్‌వర్క్‌ను ఛేదించి దేశాన్ని కదిలించారు.

సీనియర్ అధికారులు “ఇది ఒక తెలుగు అధికారి ధైర్యం, దార్శనికత” అని ప్రశంసించారు.

ప్రేరణగా నిలిచిన జీవితం

డాక్టర్‌గా ఉన్న వ్యక్తి తన సుఖం, భద్రత వదిలి

ఉగ్రవాద ప్రాంతంలో ప్రజల కోసం పోరాడటం చిన్న విషయం కాదు.

అది జాతి సేవకు అంకితమైన మనసు కావాలి.

సందీప్ చక్రవర్తి జీవితం మనకు చెబుతుంది ౦



“సేవ చేయాలంటే స్థానం కాదు, మనసు కావాలి.”

“ఒక డాక్టర్‌గా కాపాడిన ప్రాణం కొన్నింటే అయినా,
ఒక పోలీస్‌గా కాపాడినది ౦ మొత్తం సమాజం.”

యువతకు సందేశం

“మీ పుట్టుక మీ చేతిలో ఉండకపోవచ్చు,
కానీ మీ ప్రయాణం, మీ ధైర్యం, మీ సేవ ౦ దేశానికి స్ఫూర్తిగా ఉండాలి.”

డా. జి.వి. సందీప్ చక్రవర్తి (IPS)

మీ డాక్టర్, Barigela Shiva జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్

# నోటరైజ్డ్ అఫిడవిట్ అవసరం లేదు జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 13 విద్య, ఉద్యోగ, సంక్షేమ పథకాల కోసం అవసరమైన మీసేవ ధ్రువపత్రాలు (నివాసం, ఆదాయం, EWS, EBC, OBC, కుటుంబ సభ్యుల ధ్రువపత్రం, జననం/మరణం లేట్ రిజిస్ట్రేషన్ మొదలైనవి) పొందడానికి ఇకపై నోటరైజ్డ్ అఫిడవిట్ అవసరం లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు తహసీల్దార్ కార్యాలయాల్లో నోటరైజ్డ్ అఫిడవిట్ అడగడం వలన పేద ప్రజలకు అదనపు ధన వ్యయం, సమయం నష్టం జరుగుతున్నదని జిల్లా యంత్రాంగం దృష్టికి రావడంతో, ఇకపై అలాంటి అఫిడవిట్‌లు లేదా గజిటెడ్ ఆఫీసర్ ధృవీకరణ సమర్పించాల్సిన అవసరం లేకుండా మినహాయింపు ఇచ్చినట్లు చెప్పారు. ఇవి లేని పక్షంలో సెల్ఫ్ అఫిడవిట్ జతపరిచినచో తహసీల్దార్‌లు సర్టిఫికేట్‌లను త్వరితగతిన ధృవీకరించి జారీ చేయాలని ఆదేశించడం జరిగిందని



తెలిపారు. అయితే, ఈ సడలింపును దుర్వినియోగం చేసి తప్పుడు పత్రాలు సమర్పించే వారిపై సంబంధిత సర్టిఫికేట్ రద్దు చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై వివరాల కోసం %వ%-డిస్ట్రిక్ట్ మేనేజర్ బి. రవి (ఫోన్: 9989201470)ని సంప్రదించాలని సూచించారు

# సిఐఐ సదస్సుకు ఒక్కరోజు ముందే భారీగా ఒప్పందాలు

విశాఖపట్నం : ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఐఐ సదస్సుకు ఒక్క రోజు ముందే వివిధ సంస్థలతో చర్చల ప్రక్రియను చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఒప్పందాలు కుదుర్చుకుంది. బుధవారం సాయంత్రానికే విశాఖపట్నం చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆ వెంటనే స్వయంగా చర్చల్లో భాగస్వాములయ్యారు. గురువారమంతా ఇదే ప్రక్రియ సాగింది. ఫలితంగా 35 సంస్థలతో ఎంఓయులు కుదుర్చుకోవడానికి నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్రప్రభుత్వ అధికారులు ప్రకటించారు. గురువారం సాయంత్రానికే వీటిలో ఆరు సంస్థలతో ఒప్పందాల ప్రక్రియ పూరయ్యింది. మిగిలిన సంస్థలతో కూడా రాత్రిలోగా ఒప్పందాలను పూర్తి చేస్తామని అధికారులు ప్రకటించారు. వీటిలో సిఆర్డిఏకు సంబంధించి ఎనిమిది, ఇంధనరంగంలో ఐదు, ఫుడ్ ప్రాసెసింగ్లో నాలుగు, మౌళికాభివృద్ధి రంగంలో మూడు, పరిశ్రమల రంగంలో తొమ్మిది ఒప్పందాలు ఉన్నాయి. రెన్యూ పవర్ సంస్థతో రూ.62 వేల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేసుకున్నట్లు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ముందస్తు ఒప్పందాల్లో ఇదే పెద్దదని అధికారులు చెబుతున్నారు. అలాగే ఇ జౌల్ సంస్థతో మరో రూ.19 వేల కోట్ల పెట్టుబడిపై ఒప్పందం కుదుర్చుకున్నారు. అలాగే తైవాన్ దేశానికి చెందిన ప్రయివేటు ఇండస్ట్రియమ్ పార్క్తో రూ.1200 కోట్ల, కోరమాండల్ సంస్థతో రెండు వేల కోట్లు, హీరో ఫ్యూచర్ ఎనర్జీ సంస్థతో 15 వేల కోట్లతో, జూల్ సంస్థతో రూ.1500 కోట్లతో ఒప్పందాలు జరిగాయి.

రెన్యూతో బాబు, లోకేష్ చర్చలు : పవర్ సెక్టార్లో కీలకమైన రెన్యూ సంస్థతో నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి శాఖ మంత్రి లోకేష్ చర్చించారు. రాష్ట్రంలో రూ.82 వేల కోట్ల వరకు పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ సిఇఒ సుమంత్ సిన్హా సంసిద్ధత వ్యక్తం చేశారు. ఆ వెంటనే ఇందుకు సంబంధించి రాష్ట్రప్రభుత్వంతో ఒప్పందం కూడా చేసుకున్నారు. తక్కువ ధరకే విద్యుత్తు విని యోగదారులకు అందించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా చంద్రబాబు సిన్హాకు వివరించారు.